

APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :56 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 03 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

- ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి తిరుగులేదు.. అందుకే ఆ పార్టీ భయపడుతోంది: మొగల్తూరులో చంద్రబాబు
- ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం
- స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆగ్రహం
- ఏకగ్రీవాలను ప్రభుత్వమే ప్రోత్సహించిందని వెల్లడి
- కానీ ఏకగ్రీవం అయితే టికెట్ ఇవ్వబోమని గొడ్డలి పార్టీ బెదిరిస్తోందని విమర్శలు
- రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.
- స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### మూడు పోలవరాలు కట్టేంత మొత్తాన్ని

# పెన్షన్లకు ఖర్చు చేశాం

**మొగల్తూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం**




రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు పింఛన్లు మిగతా 2లో

## ఇది సాధారణ ఘటన కాదు: ప్రధాని బాలేంద్ర షా

- నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది.
- ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మృతదేహాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ప్రధాన మంత్రి బాలేంద్ర షా మీడియాకు వివరించారు.



కఠ్మాండు: నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మిగతా 2లో

### ఇంత దౌర్జన్యమా?

## పుష్పశ్రీవాణి కన్నీళ్లు



- మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు.
- గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. గిరిజన విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులు దౌర్జన్యానికి దిగారు.

మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు. గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. మిగతా 2లో

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి



- వెయ్యి రోజుల పాలనలో ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు: మంత్రి పొన్నం
- సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మిగతా 2లో

# యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు!

- యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల (దిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.
- కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార ఎసంస్థ శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు



యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల మిగతా 2లో

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా వంచనే



- రైతులు, నిరుద్యోగులకు ద్రోహం
- ఉద్యోగులు, విద్యార్థుల రోదన
- డిక్లరేషన్ల పేరుతో మోసం

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకున్న వెయ్యి రోజుల పాలన ప్రజా పాలన కాదని, అది ముమ్మాటికీ ప్రజా వంచన పాలన అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను, గ్యారెంటీలను విస్మరించి రాష్ట్ర ప్రజలను దయనీయ స్థితిలోకి నెట్టారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఈ రోజుల వెయ్యి పాలన ప్రజలకు ఏమి ఇచ్చిందో పరిశీలిస్తే నేడు తెలంగాణ అత్యంత ఆందోళనకరమైన, మిగతా 2లో

### చొక్కా పట్టుకుని కొట్టారు.. విజయసాయిపై సజ్జల దాడి నిజమే



- విజయసాయిరెడ్డిపై సజ్జల దాడి నిజమేనని ధ్రువీకరించిన కోటంరెడ్డి
- మంగళగిరి ప్లీనరీలో స్టేజీ పక్కన ఘటన జరిగిందని వెల్లడి
- చొక్కా పట్టుకుని సజ్జల కొట్టారని సంచలన విషయాల వెల్లడి
- ఈ దాడి గురించి జగన్‌కు తెలిసినా ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారని ఆరోపణ

తనపై భౌతిక దాడి జరిగిందంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలు నిజమేనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధ్రువీకరించారు. 2022లో మంగళగిరిలో జరిగిన వైసీపీ ప్లీనరీ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై దాడి చేశారని, ఈ విషయం అధినేత జగన్‌కు తెలిసినా ఆయన ప్రేక్షకపాత్ర వహించారని మిగతా 2లో

- హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.
- హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి 'నాలెడ్జ్ హబ్' (జ్ఞాన కేంద్రం)గా మార్చాలన్న రాష్ట్ర లక్ష్య సాధనలో ఇది ఒక కీలక ముందడుగు అని ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.
- హైదరాబాద్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది.
- హార్వర్డ్ యూనివర్సిటీ మరియు దాని అనుబంధ విద్యా సంస్థలు కూడా తెలంగాణలో కొన్ని ప్రత్యేక విద్యా కార్యక్రమాలు, కోర్సులను అందించడానికి ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు.

### హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృషి విజయవంతం అవుతుంది**



హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. మిగతా 2లో

### ప్రపంచం తడబడుతున్నా..

# భారత్ దూసుకెళ్తోంది

**తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ 7.8% వృద్ధి**

- వృద్ధి దేశ ఆర్థిక బలానికి నిదర్శనమన్న పవన్
- ప్రపంచ అనిశ్చితిపై భారత్ స్థైర్యం చాటిందని వెల్లడి
- మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన పవన్ కల్యాణ్
- డిజిటల్ రంగం, మౌలిక వసతుల్లో పురోగతి ఉందని వ్యాఖ్య



భారత్ జీడీపీ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ ఆర్థిక స్థైర్యం, విశ్వాసానికి నిదర్శనమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మిగతా 2లో

### ఫీజు' బకాయిలు తక్షణం విడుదల చేయాలి



నంది ఎవరో, పంది ఎవరో ప్రజలకు తెలుసు

అసెంబ్లీని స్తంభింపజేస్తాం

ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు.

ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా మిగతా 2లో

### పులివెందులలో జగన్ కు

## ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

**శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటన**

- రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందుల చేరుకున్న జగన్
- తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన వైసీపీ అధినేత
- వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటనలో భాగంగా భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిగతా 2లో

## కోడూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



కోడూరు శ్రీవార్త న్యూస్ : కోడూరు: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను కోడూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. పవన్ కళ్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం కోడూరు మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు విక్కుర్తి శ్రీనివాసరావును ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ కొణిదల పవన్ కళ్యాణ్ 55 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏ.పి. సి. ఎం . నారా చంద్రబాబు నాయుడు, ఐ.టి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ఉదయం పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవ అందించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా పూజలు నిర్వహించారు. అనాధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. జనసేన పార్టీ నిజాంపేట్ ప్రెసిడెంట్ వట్లూరి బాలాజీ నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సి.హెచ్. లోకేష్, వెంకట్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినోను ఎదుర్కొనేలా పంటల సాగులో మార్పులు చేసుకోవాలి

### ప్రకృతి వ్యవసాయంతో భూసార పరిరక్షణ... కలెక్టర్ డీకే బాలాజి



ఐకంకిపాడు శ్రీ వార్త న్యూస్ : ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నందున రైతులు పంటల సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు. కంకిపాడులోని శ్రీకృష్ణ కళ్యాణ వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన అగ్రి ఎక్స్‌పో - కిసాన్ మేళా -2026 లో కలెక్టర్ మాట్లాడారుగత ఏడాది అధిక వర్షాలతో పంట నష్టం జరగ్గా, ఈ ఏడాది ఎల్ నినోతో సాగు విస్తీర్ణం తగ్గి నాట్లు ఆలస్యమయ్యాయన్నారు. అధిక ఎరువుల వాడకంతో వేరు వ్యవస్థ బలహీనపడి సూక్ష్మజీవులు తగ్గిపోతున్నాయని, ప్రకృతి వ్యవసాయ పొలాల్లో పంట నష్టం తక్కువగా ఉండి భూసారం మెరుగ్గా ఉందని తెలిపారు. రైతులు అవసరమైన మోతాదులోనే ఎరువులు వాడి పెట్టుబడి తగ్గించుకోవాలని, రబీలో నీటి ఎద్దడిని తట్టుకునేలా మినుము విత్తనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పీఎండీఎస్, ఎల్-షేప్ బండ్లతో వరితో పాటు అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, ఆయిల్ పామ్ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, వాతావరణానికి అనుగుణంగా పంటలు ఎంచుకోవాలని, పీఎం ఫసల్ బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులు-శాస్త్రవేత్తల ముఖాముఖిలో వరి, మినుము, శనగ సాగుపై సూచనలు ఇచ్చారు. మినుముకు ఎకరాకు 16-20 కిలోల విత్తనం, ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నమ్రత అగర్వాల్, డీఏవో కే జ్యోతి రమణి, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.



## కోడూరులో ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు

శ్రీవార్త న్యూస్ : కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.జన సైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కోడూరు ప్రధాన సెంటర్లో మండలి వెంకట్రామ్ ( రాజ )చేతుల మీదగా కేక్ కట్ చేశారు. భారీగా టపాసులు పేల్చి పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.కోడూరు పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి అవనిగడ్డ వరకు భారీ సంఖ్యలో ర్యాలీ వెళ్లడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అభిమానులు నాయకులు ఈ జన్మదినాన్ని ఒక పండుగల ప్రత్యేకమైన ఉత్సాహంతో జరుపుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు..

## అధికారుల్లో వణుకు పుట్టించిన జిల్లా పంచాయతీ అధికారి యం ధనలక్ష్మి పర్యటన:

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సీజ్, ఐవీఆర్ఎస్ కాల్స్ పై సమీక్ష



కృష్ణాజిల్లా శ్రీవార్త ప్రత్యేక ప్రతినిధి : జిల్లా పంచాయతీ అధికారిణి యం.ధనలక్ష్మి మంగళవారం కృష్ణా జిల్లాలోని పలు మండలాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఉదయం పామర్రు గ్రామంలో దాదాపు మూడు గంటల పాటు ప్రతి గల్లీలో క్షేత్రస్థాయి పర్యటన చేసిన ఆమె, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులకు, కార్యదర్శులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో జవాబుదారీతనం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.చల్లపల్లిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల సీజ్:పామర్రు పర్యటన ముగించుకున్న అనంతరం డిపిఓ ధనలక్ష్మి గారు చల్లపల్లి మండలంలో జరిగిన ఒక ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్త మానవాళికి పెనుముప్పుగా ఉన్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రభుత్వం నిషేధించిన 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్' (ఒక్కసారి మాత్రమే వాడే ప్లాస్టిక్) మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ విక్రయిస్తున్న, వాడుతున్న దుకాణాలపై దాడులు నిర్వహించి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను అక్కడికక్కడే సీజ్ చేయించారు. పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్ వాడకాన్ని సహించేది లేదని హెచ్చరించారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఐవీఆర్ఎస్ కాల్స్ పై అత్యవసర సమీక్ష:రోజంతా క్షేత్రస్థాయి పర్యటనల్లో అలసట లేకుండా పాల్గొన్న డిపిఓ గారు, సాయంత్రం 5 గంటల కల్లా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని తన కార్యాలయానికి డి పి ఓ ఆఫీస్ చేరుకున్నారు. అక్కడ కింది స్థాయి అధికారులతో ఐవీఆర్ఎస్ కాల్స్ మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుండి ప్రజలకు వెళ్లే ఐవీఆర్ఎస్ కాల్స్ స్పందన ఎలా ఉంది? ప్రజా సమస్యల పరిష్కారంలో పురోగతి ఎంతవరకు వచ్చింది? అనే అంశాలపై అధికారులను నిలదీశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి కాల్ కు, ఫిర్యాదుకు అధికారులు బాధ్యత వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా జిల్లా వ్యాప్తంగా పర్యటించి, పాలనను పరుగులు పెట్టించిన డిపిఓ ధనలక్ష్మి శైలిపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైయస్సార్

### ప్రజల సంక్షేమమే ఆయన లక్ష్యం-ఆయన ఆశయాలు నెరవేరుద్దాం

### యువ నాయకులు,సింహాద్రి వికాస్ బాబు



చల్లపల్లిలో శ్రీవార్త న్యూస్ : రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, ఉచిత వైద్య సేవలు, విద్యాభివృద్ధి వంటి అనేక రంగాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ బాబు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. బందర్ రోడ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వికాస్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లక్షలాది కుటుంబాలకు వైయస్సార్ అండగా నిలిచారని అన్నారు. ప్రజల సంక్షేమమే నా లక్ష్యం" అనే భావనతో పనిచేసిన వైఎస్సార్, తన సేవలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలపై చూపిన ప్రేమ ఆయనను ఎప్పటికీ స్మరించుకునేలా చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో చల్లపల్లి జడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజులపాటి శివప్రసాద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చల్లపల్లి మండల అధ్యక్షుడు శీరం వెంకట సత్యనారాయణ(నాని), మండల యూత్ అధ్యక్షుడు వెనిగళ్ళ తారక జగదీష్, మైనార్టీ సెల్ అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ హర్షద్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరి శామ్యూల్, చల్లపల్లి, మంగళాపురం గ్రామ అధ్యక్షులు అల్లంశెట్టి వెంకటాచలం, చంద్ర చిన్ని బాబు, పార్టీ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, మోతుకూరి ఏడుకొండలు, పాగోలు నాగసీతారామావు, గొరిపర్తి సురేష్, మాతంగి రమ్య, బండి లంకబాబు, బొంతు నాని, మురాల శ్రీనివాసరావు, గొరిపర్తి రమేష్, కోట అంజిబాబు, సయ్యద్ సికిందర్, తెనాలి శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు.



## అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆహార సరఫరాలో నిబంధనలు కచ్చితంగా పాటించాలి

### రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి ఆకస్మిక తనిఖీలు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ : అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యత, నిల్వలు, హాజరు వివరాలు, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి ఆదేశించారు.బుధవారం ఆయన కృష్ణాజిల్లాలోని గుడ్లవల్లేరు, గుడివాడ, పామర్రు మండలాల్లో పర్యటించారు. గుడ్లవల్లేరు మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో భౌతిక హాజరు, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన హాజరు మధ్య వ్యత్యాసాలను గుర్తించి, సంబంధిత సిబ్బంది నుంచి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గుడివాడలోని మండల స్థాయి స్టాక్ పాయింట్ (ఎం.ఎల్.ఎస్. పాయింట్), పామర్రులోని అంబేద్కర్ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ ఉమెన్స్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అంగలూరు అంగన్‌వాడీ కేంద్రంలో మొత్తం 9 మంది పిల్లలకు గాను భౌతికంగా 7 మంది మాత్రమే హాజరై ఉండగా, ఆన్‌లైన్‌లో 9 మంది హాజరుగా నమోదు చేసినట్లు గుర్తించారు. ఈ వ్యత్యాసంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడ్లవల్లేరు--1 అంగన్‌వాడీ కేంద్రంలో భౌతికంగా నలుగురు పిల్లలు హాజరై ఉండగా, ఆన్‌లైన్‌లో ముగ్గురి హాజరు మాత్రమే నమోదు చేసినట్లు గుర్తించారు. గుడ్ల నిల్వలను పరిశీలించగా ఫేజ్--×ఎకు చెందిన 11 గుడ్లు ఉన్నట్లు గుర్తించారు. సూపర్‌వైజర్ కేంద్రాన్ని క్రమం తప్పకుండా సందర్శించకపోవడం, సందర్శన రికార్డుల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వాస్తవంగా నలుగురు పిల్లలకు ఆహారం అందించినప్పటికీ ఆన్‌లైన్‌లో ముగ్గురిని మాత్రమే నమోదు చేయడంపై విచారణ జరిపి, సంబంధిత అంగన్‌వాడీ టీచర్, సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను ఆదేశించారు.గుడ్లవల్లేరు--6 అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్ల నిల్వలను పరిశీలించగా గత నెలకు చెందిన 270 గ్రీన్ కలర్ గుడ్లు, నాలుగో వారానికి చెందిన 34 బ్రౌన్ కలర్ గుడ్లు, మొదటి వారానికి చెందిన 330 బ్లూ కలర్ గుడ్లు ఉన్నట్లు గుర్తించారు. ఇక్కడ కూడా ఆన్‌లైన్, భౌతిక హాజరు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించిన కమిషన్ సభ్యులు, సూపర్‌వైజర్ క్రమం తప్పకుండా కేంద్రాన్ని సందర్శించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గుడ్లవల్లేరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన సందర్భంగా మొత్తం 282 మంది విద్యార్థులకు గాను 252 మంది హాజరైనట్లు గుర్తించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం, మెనూ బోర్డు ప్రదర్శించకపోవడాన్ని గుర్తించి, నిబంధనల ప్రకారం మెనూను అమలు చేయాలని సూచించారు. చక్కీలు తదితర ఆహార పదార్థాలను బియ్యం బస్తాల్లో నిల్వ చేసినట్లు గుర్తించిన కమిషన్ సభ్యులు, ఆహార పదార్థాలను పరిశుభ్రమైన ప్రదేశంలో, నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిల్వ చేయాలని ఆదేశించారు.జడ్పీహెచ్ గుడ్లవల్లేరు పాఠశాలలో గుడ్ల నిల్వలను పరిశీలించగా భౌతికంగా 1,310 గుడ్లు ఉండగా, స్టాక్ రిజిస్టర్‌లో 850 గుడ్లు మాత్రమే నమోదు చేసినట్లు గుర్తించారు. దీంతో భౌతిక నిల్వలకు, రిజిస్టర్‌లో నమోదైన నిల్వలకు మధ్య 460 గుడ్ల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీనిపై ఎంఈఓ ద్వారా సమగ్ర పర్యవేక్షణ జరిపించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు గుడ్ల కొరత లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణంలో గుడ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆహార పదార్థాల నిల్వలు, పంపిణీ, స్టాక్ రిజిస్టర్లు, హాజరు వివరాలు తదితర అంశాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు సూచించారు. పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత, పరిమాణం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి టి. శివరామ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఐ విమల, డిప్యూటీ డిఇఓ రవి కుమార్, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, లీగల్ మెట్రాలజీ శాఖ సిబ్బంది, సంక్షేమ శాఖలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలకు రూ.100 కోట్లు

### మంజూరు చేయించిన పవన్ కళ్యాణ్

(ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)



అమరావతి,శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి ) : స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు లక్ష్యంతో గోదావరి నది పరివాహక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ద్వారా కేటాయించిన రూ. 100 కోట్లకు ఇవి అదనం. తాజాగా విడుదలైన నిధుల్లో రూ.90 కోట్లు పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణానికి, మరో రూ.10 కోట్లు గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా రక్షిత తాగునీటి సదుపాయాల కల్పనకు వినియోగించనున్నారు. ఈ తాజా నిధులతో కోనసీమ, పశ్చిమ గోదావరి, పోలవరం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో మొత్తం 111 అభివృద్ధి పనులను చేపట్టనున్నారం. వీటిద్వారా రాజోలు, పి. గన్నవరం, రామచంద్రాపురం, రంపచోడవరం, ఆచంట, నరసాపురం, పాలకొల్లు తదితర నియోజకవర్గాల పరిధిలో దాదాపు 141 కిలోమీటర్ల మేర అధునాతన సీ.సీ. బి.టి. రోడ్లను నిర్మించనున్నారు. పుష్కర ఘాట్లకు వెళ్ళే ప్రధాన రహదారులతో పాటు గ్రామాల్లోని అంతర్గత రోడ్లను కూడా తీర్చిదిద్ది, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశం. పుష్కరాలను కేవలం రాజమహేంద్రవరం వంటి ప్రధాన పట్టణాలకే పరిమితం చేయకుండా నదీ పరీవాహక ప్రాంతంలోని ప్రతి గ్రామంలోనూ భక్తులు పవిత్ర స్నానాలు, పూజలు, పితృ తర్పణాలు సులభంగా ఆచరించేలా ప్రత్యేక ప్రణాళికను అమలుచేస్తున్నారు. ఇందులో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని మునికూడలిని ఇప్పటికే రూ.7 కోట్ల వ్యయంతో "మోడల్ పుష్కర పంచాయితీగా" అభివృద్ధి పరుస్తున్నారు. సప్త ఋషి ఘాట్ ఆధునీకరణ, సి.సి. రోడ్లు, హైమాస్ట్ టవర్ లైట్స్, మ్యాజిక్ డ్రైన్స్, ఇంకుడు గుంతలు మరియూ పారిశుధ్య సముదాయాల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు ఏ.పి.పి. సి.బి. నిధులు రూ.100 కోట్లతో పోలవరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని ప్రాధాన్య పనులను చేపట్టనున్నారు. గోదావరి నది తీరం పరిశుభ్రంగా ఉండేలా, పర్యావరణానికి విఘాతం కలగకుండా పుష్కరాలను అత్యంత వైభవోపేతంగా, పరిశుభ్ర వాతావరణంలో నిర్వహించేందుకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది

## ప్రభుత్వ పథకాలతో మహిళా పారిశ్రామికవేత్తల విజయ ప్రస్థానం - యూనిట్లను పరిశీలించిన కలెక్టర్ డీకే బాలాజి



ఉయ్యూరు శ్రీ వార్త న్యూస్ : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని యువత, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు. బుధవారం వివిధ పథకాల కింద విజయవంతంగా నడుస్తున్న స్వయం ఉపాధి యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు.ఉయ్యూరులో పీఎంఈజీపీ పథకం కింద రూ.40 లక్షలతో బీడీఎస్ పూర్తి చేసిన యువతి ఏర్పాటు చేసిన సిరామిక్ డెంటల్ టీత్ తయారీ యూనిట్ ను పరిశీలించారు. 2026లో ప్రారంభమైన ఈ యూనిట్ ద్వారా 14 మందికి ప్రత్యక్ష ఉపాధి కలుగుతోందని, జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయని తెలిపారు. అనంతరం తోట్లవల్లూరు మండలం బొడ్డపాడులో ఝాన్సీ గ్రూపు సభ్యురాలు నిమ్మగడ్డ విజయ నిర్వహిస్తున్న ఆహార మందిర్ - మిల్లెట్ హౌస్ ఌ హోమ్ ఫుడ్స్" యూనిట్ ను పరిశీలించారు. 2018లో హోమ్ ఫుడ్స్ తో ప్రారంభించి, 2025 నవంబర్ లో పీఎంఎఫ్ఎంఈలి ద్వారా రూ.5 లక్షలు, డ్వాక్రా ద్వారా రూ.3 లక్షల రుణంతో మెషినరీ కొని ఉత్పత్తి పెంచారని, ప్రస్తుతం 7 మందికి ఉపాధి కల్పిస్తున్నారని కలెక్టర్ అభినందించారు.పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, డ్వాక్రాలి పథకాలు మహిళల ఆర్థిక సాధికారతకు, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వెంకటరావు, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ పాల్గొన్నారు.

## "అందమైన రాతకు అవార్డులు"



విజయవాడ, సెప్టెంబర్ 2, శ్రీవార్త న్యూస్:విద్యార్థుల ప్రతిభకు తోడు అదనంగా పరీక్షల్లో మంచి మార్కులు రావాలంటే అందమైన రాత కూడా ఎంతో అవసరమని .. బుధవారం గుంటూరు స్తంభాలగరువు లోని శ్రీమతి శ్రీ చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య నగర పాలక ఉన్నత పాఠశాలలో జాతీయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహన రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ కాలిగ్రఫీ టీం నిర్వహించిన 150 వ చేతిరాత ముగింపు శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత అధ్యాపకుడు మున్నంగి సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఇంకా ఏమన్నారంటే విద్యార్థులే కాకుండా ఉపాధ్యాయులు కూడా విద్యార్థులై తమ చేతిరాతను మెరుగుపరుచు కుంటూ తమ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి మార్కులు వచ్చేలా చేతిరాత నేర్పటం ఉపాధ్యాయుల అంకితభావం మెచ్చుకోతగినదని ప్రశంసించారు.జాతీయ అవార్డు గ్రహీత ఉప్పాల రామమోహనరావు మాట్లాడుతూ.. లాభాపేక్ష లేకుండా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు , ఉపాధ్యాయులకు 150 దాకా చేతిరాత శిక్షణా తరగతులు నిర్వహించి దాదాపు లక్ష మంది విద్యార్థులకు, ఇరవైదువేల మంది ఉపాధ్యాయులకు ఉచితంగా శిక్షణ ఇచ్చామని, ప్రతి ఏటా అన్ని కేటగిరీల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు అవార్డులు కూడా అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శిక్షణ ముగిసిన అనంతరం చేతిరాతలో ప్రతిభ కనబరిచిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణా తరగతుల నిర్వహణ ఉపాధ్యాయులు గాయత్రి దేవి, సత్యనారాయణ, సుధాకర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# ఆడ్రి హెప్బర్న్ స్టైల్ రిమైండ్.. తారా సుతారియా లుక్ వైరల్!



యశ్ సరసన నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ ‘టాక్సిక్’ గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న వేళ, బాలీవుడ్ బ్యూటీ తారా సుతారియా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను ఊపేస్తోంది. క్లాసిక్ గ్రాండ్ పియానో పక్కన నిలబడి ఆకర్షణీయమైన పోజులిచ్చిన ఈ పిక్స్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. “1950ల కాలంలోనే చిక్కుకుపోయాను (ఎప్పటికీ బయటకు రాను)” అనే డిఫరెంట్ క్యాప్షన్‌తో ఆమె పోస్ట్ చేసిన ఈ రెట్రో పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ౘాశ్రీంశీ =ఝు - దేవిశ్రీ ప్రసాద్ వదిలిన బ్లాక్ షీప్ పార్టీ సాంగ్.. ఎలా ఉందంటే.. పాత హాలీవుడ్ శైలిలో కన్నులవిందు: ఈ సరికొత్త ఫోటోషూట్‌లో తారా సుతారియా నలుపు రంగు లేస్ గౌన్‌లో అత్యంత రాయల్ లుక్‌లో దర్శనమిచ్చారు. ఈ రాయల్ అటైర్‌కు తోడు మెడలో ముత్యాల చోకర్, దానికి సరిపోయే ఇయర్ రింగ్స్ ధరించి మరింత ఎలిగెంట్‌గా మెరిసిపోయారు. ఇక ఆమె హెయిర్ స్టైల్, గ్లామరస్ పోజులు అప్పట్లో హాలీవుడ్ లెజెండరీ నటి ‘ఆడ్రి హెప్బర్న్’ క్రియేట్ చేసిన ఐకానిక్ రెట్రో వైబ్‌ను, ఓల్డ్ హాలీవుడ్ గ్లామర్‌ను గుర్తుచేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. పియానో పక్కన రాయల్ పోజులు: ఫోటోలలో పియానో పక్కన నిలబడి తారా ఇచ్చిన పోజులు వింటేజ్ క్లాస్ లుక్‌కు పర్ఫెక్ట్ ఉదాహరణగా నిలిచాయి. ఇక పాతకాలపు క్లాసిక్ వాతావరణాన్ని తలపించేలా తీర్చిదిద్దిన ఈ పిక్స్, ఆమెలోని రాయల్ ఫ్యాషన్ సెన్స్‌ను ఎలివేట్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొద్ది సమయాలోనే లక్షలాది లైకులు, కామెంట్లతో ఈ ఫోటోలు వైరల్‌గా మారాయి.

‘టాక్సిక్’ ప్రాజెక్ట్‌తో బిజీ బిజీగా తారా: ఈ ఏడాది అత్యంత భారీ అంచనాలతో రాబోతున్న సినిమాల్లో ‘టాక్సిక్’ ఒకటి. ఒకవైపు వెండితెరపై భారీ ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు తన ఫ్యాషన్ గేమ్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది ఈ భామ. కేవలం నటిగానే కాకుండా, ఇండస్ట్రీలో ఒక ఐకానిక్ ఫ్యాషన్ దివాగా కూడా తారా సుతారియా తన ప్రత్యేక ముద్రను వేస్తోంది. స్టైల్, ఎలిగెన్స్, గ్లామర్ కలబోతగా నిలిచిన తారా సుతారియా లేటెస్ట్ ఫోటోషూట్ నెటిజన్లకు వింటేజ్ పండగను అందిస్తోంది. ఇక 1950ల నాటి హాలీవుడ్ వైబ్‌ను రీక్రియేట్ చేస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. నటనలోనే కాక ఫ్యాషన్ విషయంలోనూ తనకు సాటిలేరని తారా సుతారియా ఈ రాయల్ పోర్ట్రైట్లతో మరోసారి నిరూపించారు.



# వేగం పెంచిన ‘ధర్మన్’..




## సెకండ్ షెడ్యూల్‌లో అడుగుపెట్టిన రజనీకాంత్

సూపర్ స్టార్ రజనీకాంత్ ‘ధర్మన్’ నేడు రెండో షెడ్యూల్ ప్రారంభం

కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం

సెట్స్ పై రజనీ ఉన్న వీడియో క్లిప్ విడుదల చేసిన మేకర్స్

అశ్వత్ మరిముత్తు దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మూవీ

నేరస్థులను ఎదుర్కొనే డాక్టర్ పాత్రలో కనిపించనున్న రజనీకాంత్

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా, దర్శకుడు అశ్వత్ మరిముత్తు తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘ధర్మన్’ సినిమా షూటింగ్ వేగం పుంజుకుంది. ఈ చిత్రం రెండో షెడ్యూల్ చిత్రీకరణ నేడు ప్రారంభమైనట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను సీనియర్ నటుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. షూటింగ్ ప్రారంభంపై చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేక వీడియో క్లిప్‌ను పంచుకుంది. “ది డెడ్లీ డాక్టర్.. ‘ధర్మన్’ షెడ్యూల్ 2 మొదలైంది, ఇది ఒక లెజెండరీ” అంటూ పోస్ట్ చేసింది. విడుదల చేసిన వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్ సెట్స్‌లో ఉండగా, దర్శకుడు అశ్వత్ మరిముత్తు ఆయనతో చర్చిస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఈ అప్‌డేట్‌తో అభిమానుల్లో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి సినిమాపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది జూన్‌లో చిత్ర యూనిట్ ఒక మేకింగ్ వీడియోను విడుదల చేసింది. అందులో సినిమా కోసం రజనీకాంత్ లుక్‌ను ఎలా ఫైనల్ చేశారో చూపించారు. దర్శకుడు అశ్వత్ మరిముత్తు సైతం “ఇదే హెయిర్ స్టైల్, ఇదే లుక్” అంటూ రజనీ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. అంతకుముందు “ది ఓజీ స్వాగ్” పేరుతో విడుదలైన మరో వీడియోలో ఫస్ట్ లుక్ కోసం రజనీకాంత్ కాస్ట్యూమ్స్, యాక్సెసరీస్ ఎంపిక చేసే విధానాన్ని, కమల్ హాసన్ కూడా సెట్స్‌కు వచ్చి రజనీతో ముచ్చటించడం వంటి సన్నివేశాలు చూపించారు. ఈ చిత్రంలో రజనీకాంత్ ఒక డాక్టర్‌గా నటిస్తూ, సమాజంలోని నేరస్థులను ఎదుర్కొనే పాత్రలో కనిపించనున్నారు. గతంలో సినిమా టైటిల్ ప్రకటిస్తూ కమల్ హాసన్ “ధర్మమే వెల్లుమ్!” (ధర్మమే గెలుస్తుంది) అని ట్వీట్ చేశారు. విడుదలైన టైటిల్ పోస్టర్‌లో రజనీకాంత్ ఆపరేషన్ థియేటర్‌లో స్కాల్‌పెల్ పట్టుకుని, ఒక రౌడీ షీటర్ శరీరంపై కాలు వేసి నిలబడినట్టుగా కనిపించడం సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీతలు అన్బరివ్ స్టంట్స్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ ఈ సినిమాను నిర్మిస్తుండగా, ఎస్. డిస్నీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.






# నాలుగు నెలల ముందుగానే బరిలోకి మహేష్-రాజమౌళి!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న -వారణాసి-పై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్‌తో, సరికొత్త అడ్వెంచర్ జోనర్‌లో రూపొందుతున్న సినిమాకు సంబంధించి మేకర్స్ వినూత్నమైన ప్రచార వ్యూహానికి తెరతీశారు. సాధారణంగా సినిమా విడుదలకు కొన్ని వారాల ముందు ప్రచారం ప్రారంభించడం టాలీవుడ్‌లో ఆనవాయితీగా కనిపిస్తుంది. కానీ -వారణాసి- విషయంలో మాత్రం ఏకంగా నాలుగు నెలల ముందే ప్రచార పర్వాన్ని ప్రారంభించాలని చిత్రబృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను వచ్చే ఏడాది ఏకకాలంలో 120 దేశాల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తూ ప్లాన్ చేస్తున్న చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేకమైన క్రేజ్ తీసుకురావడమే ముందస్తు ప్రణాళిక ప్రధాన ఉద్దేశం. హాలీవుడ్ స్థాయి సినిమాలకు దీటుగా ప్రమోషన్స్ నిర్వహించాలని భావిస్తున్న రాజమౌళి అండ్ టీమ్ ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులను థియేటర్ల వైపు ఆకర్షించేందుకు పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారు. ఈ గ్లోబల్ ప్రచార వ్యూహంలో భాగంగా కొన్ని ప్రత్యేక దేశాలను ఎంపిక చేసి అక్కడ స్పెషల్ ప్రమోషనల్ ఈవెంట్లను ప్లాన్ చేస్తున్నారుట. ఆయా దేశాల్లోని ప్రముఖ మీడియా సంస్థలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు , ఇంటర్నేషనల్ బాక్సాఫీస్ ట్రెండ్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ క్యాంపెయిన్ సాగనుంది. మహేష్ ఇమేజ్‌ను గ్లోబల్ స్థాయిలో మరింత ఇనుమడింపజేసేలా సినిమాలోని విజువల్స్ ..మేకింగ్ వీడియోలను దశలవారీగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారుట. ఇప్పటికే సినిమా కోసం మహేష్ జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ ప్రాంతంలో కఠినమైన ట్రెయినింగ్ తీసుకోవడం, చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ వర్క్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగడం వంటి అంశాలు సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. రాజమౌళి టేకింగ్, విజయేంద్ర ప్రసాద్ కథా బలంతో వస్తున్న చిత్రం ఇండియన్ సినిమా కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. నాలుగు నెలల ముందే ప్రారంభమయ్యే ఈ ప్రచార జోరుతో సినిమాపై హైప్ అంతకంతకూ పెరుగుతుంది. ఇదే నిజమైతే? ఇంత భారీ స్థాయిలో ఒక సినిమాకు గ్లోబల్ మార్కెటింగ్ చేయడం ఇదే మొదటిసారని చెప్పొచ్చు. కేవలం దేశీయ మార్కెట్ మాత్రమే కాకుండా ఓవర్సీస్ లోనూ భారీ కలెక్షన్లను రాబట్టడమే లక్ష్యంగా ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. సినిమా విడుదలకు ముందే ప్రేక్షకులలో పండుగ వాతావరణాన్ని సృష్టించడమే కాకుండా సినిమా కథా ప్రపంచంలోకి ప్రేక్షకులను మానసికంగా కనెక్ట్ చేసేందుకు సుదీర్ఘ ప్రచార ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఈ అనుకోని విరామంతో భయంగా ఉంది

: రష్మిక మందన్న

తుంటి ఎముక గాయంతో విశ్రాంతి తీసుకుంటున్న నటి రష్మిక

ఒకప్పుడు ఆగకుండా పనిచేయడం ఇష్టం, ఇప్పుడు ఆ ఆలోచనే భయమేస్తోందన్న నటి

గాయం వల్ల వచ్చిన విరామం తన ఆలోచనా విధానాన్ని మార్చిందని వెల్లడి

ప్రస్తుతం కుటుంబం, పెంపుడు కుక్కతో సమయం గడుపుతున్నట్టు పోస్ట్

‘మైసా’ సినిమా షూటింగ్‌లో రష్మికకు గాయం





ప్రముఖ నటి రష్మిక మందన్న ఇటీవల తుంటి గాయానికి గురై ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ ఊహించని విరామం వృత్తిపరమైన పని, వ్యక్తిగత జీవితంపై తన దృక్పథాన్ని ఎలా మార్చిందో ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఒకప్పుడు విరామం లేకుండా నిరంతరం పనిచేయడాన్ని ఇష్టపడిన తనకు, ప్రస్తుతం ఆ ఆలోచనే ఆందోళన కలిగిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రష్మిక ఒక ఆసక్తికర పోస్ట్‌ను పంచుకున్నారు. “క్షణం తీరిక లేకుండా ని ం ం త ం ం పనిచేస్తున్నప్పుడు, అకస్మాత్తుగా వేగాన్ని తగ్గించడం భయంగా అనిపిస్తుంది. కానీ, అనుకోని పరిస్థితుల వల్ల నెమ్మదించాల్సి వచ్చినప్పుడు, గతంలో చేసిన ఆ తీవ్రమైన శ్రమ (హస్లింగ్) ఇప్పుడు భయాన్ని కలిగిస్తోంది. బహుశా ఇదే జీవితం కావచ్చు” అని రష్మిక రాసుకొచ్చారు. తన కుటుంబ సభ్యులతో గడుపుతున్న కొన్ని ఫోటోలను కూడా ఆమె షేర్ చేశారు. తాను ప్రస్తుతం ప్రేమ, సానుకూలత, ప్రార్థనల మధ్య ఉన్నానని చెబుతూ, అభిమానుల ఆదరాభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఆరోగ్య పరిస్థితి గురించి కొద్ది రోజుల క్రితమే స్పందించిన రష్మిక, ప్రస్తుతం తగినంత విశ్రాంతి తీసుకోవడం, పుస్తకాలు చదవడం, పజిల్స్ ఆడటం, తన పెంపుడు కుక్క ‘ఆరా’తో సమయం గడపడమే తన దినచర్యగా మారిందని తెలిపారు. అలారం అవసరం లేకుండా నిద్రలేవడం తన శరీరానికి ఎంతో మేలు చేస్తోందని, అప్పుడప్పుడు పని వేగాన్ని తగ్గించడం అంత చెడ్డదేమీ కాదని తాను గ్రహించినట్టు ఆమె పేర్కొన్నారు. ‘పుష్ప’, ‘యానిమల్’ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మిక, తన తదుపరి చిత్రం ‘మైసా’ షూటింగ్ సమయంలో గాయపడ్డారు.






## సినిమా రంగంలో అతి పెద్ద వయసు ‘జెన్ జీ’ నేనే: కమల్ హాసన్ ఆసక్తికర వ్యాఖ్యలు

సినిమా రంగంలో 67 ఏళ్లు పూర్తి చేసుకున్న కమల్ హాసన్

ఈ ప్రయాణంలో నేర్చుకుంది కేవలం 20 ఏళ్లేనని వ్యాఖ్య

సినిమాలో తానే అత్యంత వయసున్న జెన్ జ్ అని పోస్ట్

సినీ చరిత్రలో సగానికి పైగా తన ప్రస్థానం కొనసాగిందని వెల్లడి

తన సినీ ప్రయాణంపై సోషల్ మీడియాలో ఆసక్తికర విశ్లేషణ



విలక్షణ నటుడు కమల్ హాసన్ సినీ రంగ ప్రవేశం చేసి 67 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. దశాబ్దాల అనుభవం ఉన్నప్పటికీ, మారుతున్న చిత్ర పరిశ్రమకు అనుగుణంగా నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని చెబుతూ.. తనను తాను సినిమా రంగంలోని “అత్యంత పెద్ద వయసు జెన్ ్ర” గా అభివర్ణించుకున్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా కమల్ హాసన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. “నా 67 ఏళ్ల సినీ ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ 67 ఏళ్లలో నేను నిజంగా నేర్చుకున్నది కేవలం 20 సంవత్సరాలే అని భావిస్తున్నాను. మిగిలిన సమయం మురుగునీటి ప్రవాహంలో కొట్టుకుపోవడమే. కళాకారులు, ప్రేక్షకులు అందరం కలిసికట్టుగా సినిమా అనే సముద్రంలో కలిసేందుకు ప్రవహిస్తున్నాం. అదొక గొప్ప ఆశ” అని తనదైన తాత్విక ధోరణిలో పేర్కొన్నారు. అంతేకాదు, సినిమా చరిత్రను కూడా ఆయన గుర్తుచేశారు. “1895 డిసెంబర్‌లో లూమియర్ బ్రదర్స్ తొలిసారిగా చిత్రాన్ని ప్రదర్శించారు. అప్పటి నుంచి సినిమా పరిశ్రమకు సుమారు 130 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ మొత్తం సినీ చరిత్రలో సగానికి పైగా, అంటే 67 ఏళ్లుగా నేను ఈ రంగంలోనే ఉన్నానని నా బృందం గుర్తు చేసింది. ఇది నమ్మశక్యం కాని ఆలోచన. అయినా నేను నేర్చుకున్నది 20 ఏళ్లే” అని ఆయన తన పోస్టులో వివరించారు.

కమల్ హాసన్ కేవలం ఆరేళ్ల వయసులో “కళత్తూర్ కన్నమ్మ” చిత్రంతో బాలనటుడిగా వెండితెర అరంగేట్రం చేశారు. తొలి చిత్రానికే రాష్ట్రపతి స్వర్ణ పతకాన్ని గెలుచుకుని చరిత్ర సృష్టించారు. అప్పటి నుంచి నేటి వరకు తమిళ, తెలుగు, మలయాళ, హిందీ, కన్నడ, బెంగాలీ భాషల్లో 230కి పైగా చిత్రాల్లో నటించి భారతీయ సినిమా గర్వించదగ్గ నటులలో ఒకరిగా నిలిచారు. 67 ఏళ్ల తర్వాత కూడా నేర్చుకోవాలనే తన తపనను ఈ పోస్ట్ ద్వారా ఆయన చాటుకున్నారు.



# నన్ను ఆమెతో పోల్చడం బాధ్యతను పెంచింది

కంటెంట్ ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటి కామాక్షి భాస్కర్ల. ‘పొలిమేర’ చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఆమె, తాజాగా ‘అగధ’ అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రముఖ దర్శకుడు ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన ఈ చిత్రం రేపు (ఆగస్ట్ 14) విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కామాక్షి మీడియాతో ముచ్చటించి సినిమా విశేషాలను, తన వ్యక్తిగత ప్రయాణాన్ని పంచుకున్నారు. ఈ సినిమాలోని ‘మహాదేవి’ పాత్ర కోసం తాను బౌద్ధ మతానికి సంబంధించిన పుస్తకాలు చదవడమే కాకుండా, బ్లాక్ మ్యాజిక్ గురించి కూడా తెలుసుకున్నానని ఆమె చెప్పిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. మహాదేవి పాత్ర కోసం సిద్ధమవ్వడం ఒక పెద్ద సవాల్ అని కామాక్షి తెలిపారు. “ఆ పాత్ర కోసం నేను కామాక్షిని పూర్తిగా పక్కన పెట్టాల్సి వచ్చింది. నా సొంత వ్యక్తిత్వాన్ని, సిద్ధాంతాలను వదిలి ఆ పాత్రలోకి మారడానికి కాస్త ఇబ్బంది పడ్డాను. ప్రతి ముద్ర, ఆ పాత్ర నడవడిక గురించి లోతుగా అర్థం చేసుకుని నటించాను. సినిమాలో ఎక్కడా కామాక్షి కనిపించకూడదని జాగ్రత్త పడ్డాను” అని ఆమె వివరించారు. తన అభిమాన దర్శకుడు ఎం.ఎస్. రాజు నుంచి ఫోన్ రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఆయన తీసిన ‘మనసంతా నువ్వే’ తన ఆల్ టైం ఫేవరేట్ అని తెలిపారు. సీనియర్ నిర్మాత శ్యాం ప్రసాద్ రెడ్డి తనను అనుష్కతో పోల్చడంపై స్పందిస్తూ, “అంత పెద్ద నిర్మాత అలా అనడం ఆనందంగా ఉంది. ఆయన అనుష్క గారితో పోల్చడం నా బాధ్యతను మరింత పెంచింది” అని నవ్వుతూ చెప్పారు. తన తొమ్మిదేళ్ల సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ కామాక్షి భావోద్వేగానికి గురయ్యారు.




“మగవాళ్లు చేస్తే మేల్ సెంట్రిక్ అనరు, కానీ మహిళలు చేస్తే ఫిమేల్ సెంట్రిక్ అంటారు. నేను సినిమాల కోసం ఎంతో కష్టపడ్డాను. ఇప్పటికీ నాకు కారు లేదు, బైక్ మీదే వస్తాను. ప్రొడక్షన్ వాళ్లు ఇచ్చే వాహనం కూడా నాకు కొత్తగా అనిపిస్తుంది. మాది మధ్యతరగతి కుటుంబం కావడంతో కారు మాకు పెద్ద విషయం” అని ఆమె తన సాధారణ జీవనశైలి గురించి పంచుకున్నారు. తన కెరీర్‌లో ఎదురైన కొన్ని చేదు అనుభవాలను కూడా ఆమె గుర్తుచేసుకున్నారు. “‘సత్యం రాజేష్ పక్కన చేసిందా? అయితే వద్దు’ అని నా ముందే చాలా మంది అన్నారు. ఎవరి పక్కన నటిస్తున్నామనేది చూడటం చాలా తప్పు” అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్లామర్ పాత్రల కన్నా మన ఇంట్లోని మహిళలను ప్రతిబింబించే సాధారణ పాత్రలు చేయడానికే తాను ఇష్టపడతానని స్పష్టం చేశారు. “ఓ తెలుగమ్మాయిగా మన తెలుగు అమ్మాయిల పాత్రల్ని నేను తెరపై చూపించకపోతే ఇంకెవరు చేస్తారు” అని ఆమె ప్రశ్నించారు. కేవలం థ్రిల్లర్ చిత్రాలకే పరిమితం కాకుండా, త్వరలో ఓ ప్రేమకథా చిత్రంలో కూడా నటించనున్నట్లు వెల్లడించారు. నటనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు డాక్టర్ వృత్తికి తాత్కాలికంగా విరామం ఇచ్చానని, భవిష్యత్తులో దర్శకత్వం చేయాలనే ఆలోచన కూడా ఉందని తెలిపారు. “‘అగధ’ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. ముఖ్యంగా ఎం.ఎస్. రాజు గారి కంబ్యాక్ కోసం అయినా ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను” అని కామాక్షి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కొత్త పట్టాదార్ ఈ-పాస్ పుస్తకాలతో రైతులకు ఊరట



తుగ్గలి, సెప్టెంబర్ 02 : రైతులు సాగు చేసుకుంటున్న వారి భూములకు టీడీపీ కూటమి ప్రభుత్వం సర్వ హక్కులు కల్పిస్తూ ఆ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను కొత్తగా క్రమబద్ధీకరించి వారికి భారీ ఊరట కల్పించిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాటిల్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారము మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలోని ఆ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయంలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులతో కలిసి రైతులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన అధికారిక ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త పట్టాదార్ ఈ-పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాటిల్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల గ్రామాలలో వ్యవసాయ భూములకు సంబంధించి రీసర్వ్ పూర్తయిన గ్రామాలలో రైతులకు సంబంధించిన అన్ని స్పష్టమైన సమగ్ర వివరాలతో కూడిన పట్టాదారు ఈ-పాస్ పుస్తకాలను గత ప్రభుత్వం కంటే మిన్నగా టీడీపీ కూటమి ప్రభుత్వం రైతులకు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రైతులు అందించిన కొత్త రైతు పట్టాదార్ ఈ-పాస్ పుస్తకాల్లో ఏమైనా తప్పొప్పులు ఉంటే వాటిని సంబంధిత రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని అలాగే ఇంకా గ్రామాలలో ఏమైనా భూ సమస్యలు ఉంటే వాటిని కూడా రైతులు సంబంధిత రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో వీఆర్వోలు బ్రహ్మయ్య, నాగేంద్ర, రంగన్న, రాజేశ్వరి అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి (డెవలప్ మెంట్ అధికారి) రాజు నాయక్, స్థానిక టీడీపీ నేతలు సుంకయ్య, డీలర్ సుంకన్న, మహేశ్వరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, గుండుమయ్య, రంగస్వామి, లాలప్ప, శివ, యాగంటయ్య, ఆనందు అలాగే పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మరుపురాని మహానేతకు ఘన నివాళి



తుగ్గలి, సెప్టెంబర్ 02 : నాటి నుంచి నేటి వరకు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి మరుపురాని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి 17వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారము మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక వైయస్సార్ విగ్రహానికి మండలంలోని పలువురు వైయస్సార్సీపి నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆ గత ఐదేళ్ల పాలన ప్రజలకు స్వర్ణ యుగాన్ని తలపించిందన్నారు. 2009లో మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన సరికొత్త చరిత్రకు నాంది పలికారని కొనియాడారు. శాశ్వతమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో జనరంజకమైన సుపరిపాలన ప్రజలకు అందించాలని ఆయన పాలనలో రూపుదిద్దుకున్న ఆరోగ్యశ్రీ,108, 104, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, ఉచిత విద్యుత్తు, జలయజ్ఞం, రిజర్వాయర్ వంటి ఎన్నో ప్రాజెక్టులు మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయని అలాగే అందరి మదిలో చెరగని చిరునవ్వు ఆప్యాయత అనురాగం ఆయన సొంతమని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో వైయస్సార్సీపి రైతు సంఘం విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆ పార్టీ మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి, ఆ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, టిఎండి హుస్సేన్, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మాదిరెడ్డి మోహన్ రెడ్డి, ఆ పార్టీ ఐటి వింగ్ తాలూకా అధ్యక్షుడు తుగ్గలి మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెక్క శీను, ఆ పార్టీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అద్దంకి ఎర్ర నాగప్ప, ఆ పార్టీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చాంద్ భాషా, స్థానిక ఎంపీటీసీ సభ్యులు రాజు, ఆ పార్టీ సీనియర్ నేతలు రాచపాటి హనుమంతు, గుంత రఘు, ప్రవీణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంత రెడ్డి, భీమ నాయక్, సత్యప్ప, సంఘాల సురేష్, ఆంజనేయులు, దేవరాజ్, పురుషోత్తం, పకీరప్ప, ఆంజనేయులు, మండలంలోని పలువురు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ అభివృద్ధి పథకాలు





తుగ్గలి, సెప్టెంబర్ 02 : గ్రామాల లో పార్టీలకు కులాల కు మతాలకు అతీతం గా అర్హులందరికీ సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు బత్తిన వెంకటరాముడు కొనియాడారు.

ఇంటింటికి టీడీపీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆదేశాలతో బుధవారం మండల పరిధిలోని లంకాయపల్లి, కొత్తపల్లి గుడిసెలు గ్రామాలలో ఆ గ్రామాలకు చెందిన స్థానిక టీడీపీ నేతలు ఎకాంత్, కొమ్ము వెంకటేష్ సమక్షంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నేతలతో పాటు మండలంలోని ఆ పార్టీ శ్రేణులతో కలిసి డోర్-టు-డోర్ తిరుగుతూ ఆ పార్టీ రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలతో కూడిన సంక్షేమ పథకాల ప్రగతితో ఆ పార్టీ ముద్రించి ఇచ్చిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ ఆ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటి లబ్ధిని ప్రజలకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతితో పాటు వారి సంక్షేమానికి టీడీపీ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంతేగాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు ఆలోచన విధానంతో పల్లెల్లో ప్రగతి రథం పరుగులు పెడుతుందన్నారు. గత రెండేళ్ల పాలనలో టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజా సంక్షేమానికి వారి అభివృద్ధికి బాటలు వేసిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు నౌమాన్, శ్రీరాములు, శీను, పొన్నూర్ష్ దేవేంద్ర, టీడీపీ నాయకులు పకీరప్ప, ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకటరాముడు చౌదరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, తిమ్మప్ప యాదవ్, తులసి నాయక్, పీరా అలాగే మండలంలోని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల్లో గోల్మాల్ కుటుంబాల్లో చిచ్చి పెడుతున్న రెవిన్యూ సిబ్బంది..!

### భూమి రిజిస్ట్రేషన్ కోడుమూరు పరిధి ఎమ్మిగనూరు లో అక్రమ రిజిస్ట్రేషన్..!

### వారసుల అనుమతి లేకుండా ఒకరి పేరుతో ఆన్లైన్ చేసిన రెవెన్యూ అధికారి..!

### తప్పుడు రిజిస్ట్రేషన్‌తో ఏడుగురు అక్కచెల్లెళ్లకు అన్యాయం..!




గోనెగండ్ల సెప్టెంబర్ 02 : కర్నూలు జిల్లా గోనెగండ్లలో తమ తండ్రి నుంచి రావాల్సిన ఆస్తిని నకిలీ పత్రాలతో 5వ కూతురు




పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని, గోనెగండ్ల మండలానికి చెందిన ఏడుగురు అక్కచెల్లెళ్లు, 4 అన్న తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ మండల, జిల్లా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని వాపోయారు. వివరల్లోకి వెళితే గోనెగండ్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాబురెడ్డి భార్య షేక్ హజ్జుబి కు సంతానం నలుగురు కొడుకులు, 8 మంది కూతుళ్లు కీర్తిశేషులు మాబురెడ్డి కుమారులు కుమార్తెల కోసం 800 సర్వే నెంబర్లో భూమి 3 ఎకరాల 32 సెంట్లు 12 మంది సంతనానికి సమాన హక్కు ఉండేలాల భూమి పూర్తి హక్కు భార్యకు ఇచ్చారు. షేక్ హజ్జుబి పేరు మీద ఉన్న భూమి కన్నేసిన ఐదో కుమార్తె షేక్ నూరాబి భర్త అల్లుడు రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ నజీర్ అత్తకి మాయా మాటలు చెప్పి, అత్త బాగోగులు చూసుకుంటామని, మతిస్థిమితం లేని అత్తకు రెవెన్యూ రిజిస్ట్రేషన్ ఆఫీసు చుట్టూ తిప్పుతూ గోనెగండ్ల ఉన్న భూమిని ఎమ్మిగనూరులో దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇది లేలిసిన అక్కా చెల్లెలు నువ్వు ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నావు అని అడిగితే మీరు ఎవరు మీ అంత చూస్తా నా ఇంటికొస్తే మిమ్మల్ని ఏం చేయాలో చేసి చూపిస్తా మా చెల్లెలు మా అక్క షేక్ నూర్ బి భర్త రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ నజీర్ నా ఇంటికి ఎవరు మీరు రావడానికి అని నానా దుర్భాషలాడుతూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఏడుగురు అక్క చెల్లెల్లు బాధితుల కథనం ప్రకారం, తమకు హక్కుగా రావాల్సిన భూమిని తప్పుడు ఆధారాలతో ఒక వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. దీనిపై 1100 ద్వారా ఫిర్యాదు,స్థానిక తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా విచారణ చేపట్టలేదు. దీంతో మానసిక వేదనకు గురవుతున్నామని కంటతడి పెడుతున్న బాధితులు, సమస్యను పరిష్కరించాల్సిన అధికారులే పట్టించుకోకుండా పెడచెవిన పెడితే సమస్యలను పరిష్కరించేదేవరు, చివరకు సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పి జీ ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్‌ను కలిసి అర్జీ సమర్పించారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, తమ ఆస్తి హక్కులను పునరుద్ధరించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఇంతవరకు అధికారుల నుండి ఎలాంటి సమాచారం రాలేదని వాపోతున్నారు. 12 మంది వారసులకు ఎనిమిది వందల సర్వే నెంబర్లు మూడు ఎకరాల 32 సెంట్లు సమాన హక్కు కల్పించేంతవరకు ఆర్ ఓ అడంగల్ హోల్డ్ లో పెట్టాలని, వారసులకు పరిష్కారం అయ్యేంతవరకు ఈ భూమిని ఎవరు కొనుగోలు చేయకూడదని తెలిపారు.

## ఘనంగా 'వైయస్సార్' వర్ధంతి





తుగ్గలి, సెప్టెంబర్ 02 : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారము మండల పరిధిలోని జీ.ఎర్రగుడి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన స్థానిక వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో జెడ్పిటీసీ సభ్యులు పులికొండ నాయక్ సమక్షంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి అలాగే జొన్నగిరి గ్రామంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు గుంతా రఘు ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అద్దంకి ఎర్ర నాగప్ప సమక్షంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి దివంగత మరుపురాని మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో శాశ్వతమైన ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. నేడు ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా తండ్రికి మించిన తనయుడుగా పేరుగాంచి గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు జనరంజకమైన సూపరిపాలన అందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో భాగంగా జీ.ఎర్రగుడి గ్రామంలో వైసీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు నారాయణ నాయక్, సుధాకర్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నారాయణ, వెంకటేష్ నాయక్, కృష్ణ నాయక్, లక్ష్మ నాయక్, అలాగే జొన్నగిరి గ్రామంలో వైసీపీ నాయకులు గుంత ఆంజనేయులు, మనోహర్, పకీరప్ప, సోమశేఖర్ రెడ్డి, సుధాకర్, దివాకర్, సుంకప్ప, ఆంజనేయులు, మురళి, పలువురు వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల పేరుతో రోడ్లపై వెళ్లే వాహనాలు ఆపి బలవంతంగా చందాలు వసూలు చేయరాదు





తుగ్గలి, సెప్టెంబర్ 02 : గణేష్ ఉత్సవాల పేరుతో రోడ్లపై వెళ్లే వాహనాలను స్పీడ్ బ్రేకర్ల వద్ద కొంతమంది యువకుడు ఆపి బలవంతంగా చందాలు వసూలు చేయడం తమ దృష్టికి వచ్చిందని ఉత్సవాల పేరుతో అలా బలవంతంగా చందాలు వసూలు చేయడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని తుగ్గలి, జొన్నగిరి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు నరేష్, మల్లికార్జున ప్రజలకు సూచించారు. ఇందులో భాగంగానే వారు బుధవారము ఇందుకు సంబంధించి పాత్రికేయులకు వేరువేరుగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలను ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలని అలా కాకుండా రోడ్లపై వచ్చి వెళ్లే వాహనాలను స్పీడ్ బ్రేకర్ల వద్ద ఆపి బలవంతంగా వాహనదారుల నుంచి గణేష్ చందాలను వసూలు చేయరాదని ఎవరైనా స్వచ్ఛందంగా చందాలు ఇస్తేనే స్వీకరించాలని గణేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. అలాకాకుండా ఎలా పడితే అలా రోడ్లపై వాహనాలను ఆపడం ట్రాఫిక్ ఆటంకం కలిగించడం రషీద్ బుక్కులను పట్టుకొని వాహనదారులను ఇబ్బంది పెట్టడం వంటి పనులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అలాంటి వారిని ఎంత మాత్రం ఉపేక్షించమని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు, పోలీసు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. వాహనదారులకు అలాంటి ఇబ్బందులు ఎక్కడైనా తలెత్తితే అలాంటి వారు వెంటనే 100 ద్వారా లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వాహనదారులు సూచించారు. పండుగ ఉత్సాహం ఇతరులకు శాపంగా మారకూడదని వారి స్వేచ్ఛకు భంగం వాటిల్లకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి ఆంక్షలు అమలు చేయడం జరుగుతుందని ఇందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని పోలీసులు సూచించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు ఫోన్..!

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి



అమరావతి: సెప్టెంబర్ 02. : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రస్తుతం పవన్ కల్యాణ్ కేరళలో ఆయుర్వేద వైద్య చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం.ఇటీవల ముంబైలో ఆయన భుజానికి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే.పుట్టినరోజు సందర్భంగా పవన్ కల్యాణ్‌కు పలువురు రాజకీయ ప్రముఖులు,అభిమానులు,జనసేన నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## కడిమెట్లలో అభివృద్ధి జోరు..!!

## - రైతుల చేతుల్లో కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు!

- భూముల హక్కులకు మరింత భద్రత, పారదర్శకత కల్పించడమే లక్ష్యం..

- ఎమ్మెల్యే డా.బీవీ.జయనాగేశ్వర రెడ్డి



ఎమ్మిగనూరు:సెప్టెంబర్ 02.: మండలంలోని కడిమెట్ల గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తోందని ఎమ్మెల్యే డా. బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌బుక్ పంపిణీ, గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాస్‌బుక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పట్టాదారు పాస్‌బుక్కుల్లో ప్రభుత్వ లోగో,క్యూఆర్ కోడ్,చుట్టుపక్కల భూముల హద్దులు,ఎల్పీఎ నంబర్లు తదితర పూర్తి వివరాలను పొందుపరిచినట్లు తెలిపారు.దీంతో రైతుల భూములకు మరింత భద్రత, హక్కుల విషయంలో పారదర్శకత ఏర్పడుతుందని పేర్కొన్నారు."గతంలో రాజకీయ ఆధిపత్యానికి పేరుగాంచిన కడిమెట్లలో ఇప్పుడు రాజకీయాలు కాదు..అభివృద్ధి,సంక్షేమమే మా అజెండా" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ విధానమని తెలిపారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్-6 సంక్షేమ పథకాల ద్వారా కడిమెట్ల గ్రామ ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే వివరించారు.ఈ సందర్భంగా తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ పథకాల లబ్ధిదారుల పేర్లను స్వయంగా చదివి వినిపించారు.ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే రాజకీయాలు కాకుండా, ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు.రైతుల భూములకు భద్రత, ప్రతి కుటుంబానికి సంక్షేమం,ప్రతి గ్రామానికి అభివృద్ధి అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీఓ,ఎమ్మిగనూరు మండల ఎంఆర్ఓ,ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు,ఎంపీడీఓ,రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్--వాష్ అండ్ గో'.!!

## - అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వాహన డ్రైవర్లకు అవగాహన,.

- నిద్రమత్తులో డ్రైవింగ్‌కు చెక్ పెట్టేలా కర్నూలు పోలీసుల చర్యలు..



కర్నూలు, సెప్టెంబర్ 02 :రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు 'స్టాప్--వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలను పోలీసులు ఆపి డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి,కొంతసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం ప్రయాణం కొనసాగించేలా అవగాహన కల్పిస్తున్నారు.ముఖ్యంగా నిద్రమత్తు కారణంగా జరిగే ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా పోలీసులు తెలిపారు. ఆదోని ,పత్తికొండ,ఎమ్మిగనూరు,కర్నూలు సబ్‌డివిజన్ల పరిధిలోని జాతీయ రహదారులపై లారీలు,ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు,ఆర్టీసీ బస్సులు,కార్లు,మినీ వ్యాన్లు,లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు,డ్రైవింగ్ లైసెన్సులు తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.ఈ సందర్భంగా వాహనాలను అతివేగంగా నడపకూడదని, రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదని,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచిస్తున్నారు.రాత్రి వేళల్లో అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని, నిద్రమత్తు వస్తే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో నిలిపి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రయాణికులు,వాహనదారుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా వ్యాప్తంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.



## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం..

## ఆరోగ్యశ్రీ,ఉచిత విద్యుత్,రైతు సంక్షేమానికి వైఎస్సార్ కృషి..

- ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఎం.ఖాసిం వలి..



ఎమ్మిగనూరు:సెప్టెంబర్ 02. : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఎం.ఖాసిం వలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖాసిం వలి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలకు ఆయన ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తుచేశారు.పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేపట్టిన పలు కార్యక్రమాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆసిఫ్, ఎస్సీ సెల్ నాయకుడు జాన్ పాల్, ఓబీసీ తాలూకా చైర్మన్ ముస్తఫా, మైనార్టీ నాయకుడు రఫీ తదితరులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

## హజ్-2027 యాత్రికులకు వైద్య పరీక్షలు

### ప్రభుత్వ వైద్యాధికారుల ద్వారా మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు



విజయవాడ, సెప్టెంబర్ 2, శ్రీ వార్త న్యూస్:హజ్-2027 యాత్రకు తాత్కాలికంగా ఎంపికైన యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాష సూచించారు. ఈ మేరకు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యాన్ కు లిఖితపూర్వకంగా వినతి పత్రం అంద చేసినట్లు ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియా జారీ చేసిన 2026 సెప్టెంబర్ 1 తేదీ సర్క్యులర్ నంబర్ 10 ప్రకారం తాత్కాలికంగా ఎంపికైన ప్రతి యాత్రికుడు తప్పనిసరిగా నిర్దేశిత మెడికల్ స్క్రీనింగ్ అండ్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుందన్నారు.ఈ సర్టిఫికెట్‌ను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రక్షణ శాఖ, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థల ఆధ్వర్యంలో అధికారికంగా అనుమతించబడిన ప్రభుత్వ అల్లోపతి వైద్యాధికారి ద్వారా పొందాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు తాత్కాలికంగా ఎంపికైన నేపథ్యంలో, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్దేశిత నమూనాలో మెడికల్ స్క్రీనింగ్ అండ్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసేలా అన్ని జిల్లాల జిల్లా వైద్య ఆరోగ్య అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నిర్దేశించిన గడువులోగా వైద్య పరీక్షలు పూర్తి చేసి, సర్టిఫికెట్లను పొందేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ సర్టిఫికెట్లను తదుపరి హజ్ కమిటీ ఆఫ్ ఇండియాకు సమర్పించేందుకు, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు వీలు కల్పించనున్నామని ఆయన చెప్పారు. హజ్ యాత్రికులు ఎలాంటి ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోగా వైద్య పరీక్షలు పూర్తి చేసుకుని ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో హజ్ యాత్రకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వారి ఆదేశాల మేరకు ఫిట్నెస్ సర్టిఫికెట్లను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందించాలని ఆయన కోరారు.



## కేంద్ర మంత్రి నితిన్ గట్కారిని కలిసిన మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)





విజయవాడ, సెప్టెంబర్ 2, శ్రీ వార్త న్యూస్:,దేశ రహదారి మౌలిక సదుపాయాల రూపురేఖలను మార్చిన దార్శనిక నాయకుడు కేంద్రమంత్రి నితిన్ గట్కారిని బుధవారం నాడు మాజీ ఎంపీ కేసినేని శ్రీనివాస్ (నాని) ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేశినేని నాని తెలుపుతూ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన పదేళ్ల కాలంలో విజయవాడ అభివృద్ధి కోసం నేను చేసిన ప్రతి విజ్ఞప్తినీ ఆయన ఎంతో సానుకూలంగా స్వీకరించారు.విజయవాడ అభివృద్ధికి బాటలు వేసిన స్నేహబంధం కలయిక. సమన్వయం ఫలితంగా విజయవాడకు ఎన్నో కీలక రహదారి ప్రాజెక్టులు వేగం అందుకున్నాయి. కనకదుర్గ ఫ్లైవర్ నుంచి - బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ వరకు...వెస్ట్ బైపాస్ నుంచి - బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్ల వరకువిజయవాడ--నాగ్‌పూర్, విజయవాడ--జగదల్‌పూర్,విజయవాడ--బందరు మార్గాల వరకు...నందిగామ సిక్స్‌లైన్ హైవే వరకు...ఇవి కేవలం రోడ్లు కాదు...విజయవాడ భవిష్యత్తుకు వేసిన అభివృద్ధి బాటలు. పదవులు మారవచ్చు... రాజకీయ పరిస్థితులు మారవచ్చు...శ్రీకానీ ప్రజల కోసం కలిసిన మంచి మనసులు, చేసిన మంచి పనులు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయి. అభివృద్ధి కోసం ఏర్పడిన ఈ స్నేహబంధం విజయవాడ చరిత్రలో ఎప్పటికీ ప్రత్యేకమే. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశాను. పదవులు మారవచ్చు... కానీ ప్రజల అభివృద్ధి కోసం ఏర్పడిన అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పటికీ నిలిచే ఉంటాయి.విజయవాడ ప్రజల పట్ల ఆయన చూపిన ప్రత్యేక ఆదరణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలపై కేంద్రం కీలక ప్రతిపాదన..

# ఇక 20 ఏళ్ల వరకు నడపొచ్చా?

### ఈవీ, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాల వయసు పెంచే ప్రతిపాదన

### గరిష్ఠ వయోపరిమితి 17, 20 ఏళ్లకు పెంపు

### అదనంగా ఐదేళ్ల జాతీయ పర్మిట్ ఆథరైజేషన్‌కు అవకాశం

కమర్షియల్ ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. జాతీయ పర్మిట్ పరిధిలో ఉన్న ఈ వాహనాల గరిష్ఠ వయసును మరో ఐదేళ్లు పెంచాలని ప్రతిపాదించింది. దీనికి సంబంధించి కేంద్ర రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం జాతీయ పర్మిట్ పరిధిలోని కొన్ని వాణిజ్య వాహనాలకు 12 ఏళ్లు, మరికొన్ని వాహనాలకు 15 ఏళ్ల వయోపరిమితి ఉంది. ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు ఈ పరిమితి వరుసగా 17 ఏళ్లు, 20 ఏళ్లకు పెరగనుంది. అయితే ఈ సడలింపు అన్ని కమర్షియల్ వాహనాలకు వర్తించదు. బ్యాటరీ, హైడ్రోజన్, సహజ వాయువుతో నడిచే వాటికే పరిమితం కానుంది. కాలుష్యాన్ని తగ్గించే వాణిజ్య రవాణాను ప్రోత్సహించడంలో భాగంగానే ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. జాతీయ పర్మిట్ ఉన్న వాహన యజమానులకు మరో వెసులుబాటును కూడా కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ప్రతి ఏడాది పర్మిట్ ఆథరైజేషన్ పునరుద్ధరించుకోవాల్సి ఉండగా.. ఇకపై ఒకేసారి ఐదేళ్లకు తీసుకునే అవకాశం కల్పించనుంది. వార్షిక రుసుము రూ.16,500గానే ఉంటుంది. ఐదేళ్లకు మొత్తం రూ.82,500 చెల్లించాల్సి ఉంటుంది. వాహనాలకు సంబంధించిన పత్రాల ప్రక్రియను కూడా సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. వాహన్ డేటాబేస్‌ను ఉపయోగించడం ద్వారా కాగితపు పనిని తగ్గించనుంది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ నిబంధనల్లోనూ మార్పులు ప్రతిపాదించింది. బాడీ అమర్చని చాసిస్‌కు ఆరు నెలల తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఇవ్వనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని ఒక్కోసారి 30 రోజులు చొప్పున పొడిగించే అవకాశం ఉంటుంది. ఈ ముసాయిదా నిబంధనలపై ప్రజలు, సంబంధిత వర్గాల నుంచి అభ్యంతరాలు, సూచనలు కోరారు. నోటిఫికేషన్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తేదీ నుంచి 30 రోజుల్లోగా అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉంటుంది.

## గంగైఇక్తిస్ ఇండోనేపాలికస్'గా నామకరణం

### భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఓ బోరుబావి నుంచి బయటపడ్డ జీవి

### శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించిన సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో

సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియో శాస్త్రవేత్తలను ఓ అరుదైన చేప జాతి ఆచూకీ వైపు నడిపించింది. సాధారణంగా చేపలకు ఉండే లక్షణాలకు పూర్తిగా భిన్నంగా, అచ్చం వానపాములా కనిపించిన ఓ చిన్న జీవి భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఓ బోరుబావి నుంచి బయటకు వచ్చింది. 2024లో సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో శాస్త్రవేత్తల దృష్టి దానిపై పడింది. పూర్తిగా చీకటిగా ఉండే భూగర్భ జలాల్లో ఈ జీవి బయటపడటంతో ఇది ఇంతవరకు గుర్తించని కొత్త జాతి కావచ్చని పరిశోధకులు అనుమానించారు. ఈ వింత చేపకు శాస్త్రవేత్తలు 'గంగైఇక్తిస్ ఇండోనేపాలికస్' అనే పేరు పెట్టారు. గంగానది పేరుతో దీనికి 'గంగైఇక్తిస్' అనే పేరు పెట్టినట్లు పరిశోధకులు తెలిపారు. దాదాపు నాలుగు సెంటీమీటర్ల పొడవు ఉండే ఈ చేపకు కళ్లు చాలా చిన్నగా ఉంటాయి. భూగర్భంలో ఎలాంటి వెలుతురు లేకపోవడంతో చూపు అవసరం లేకపోవడమే ఇందుకు కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ చేపకు పెద్ద రెక్కలు లేవు. నీటితో నిండిన మట్టి పొరలు, భూగర్భంలోని తడి ప్రాంతాల్లో వానపాములా శరీరాన్ని మెలితిప్పుకుంటూ కదులుతుంది. బయటకు చూస్తే వానపాములా కనిపించినప్పటికీ, మైక్రో-సీటీ స్కానింగ్, జన్యు విశ్లేషణల ద్వారా ఇది పూర్తిగా భిన్నమైన చేప జాతి అని పరిశోధకులు నిర్ధారించారు. ఇది 'చౌధురిడే' కుటుంబానికి చెందిన కొత్త జాతిగా గుర్తించారు. ఈ అరుదైన చేపను పట్టుకోవడం మాత్రం పరిశోధకులు చాలా శ్రమించారు. బోరుబావులను గుర్తించి వాటి యజమానుల అనుమతి తీసుకొని పరిశోధకులు నీటిని చేతులతో బయటకు తోడారు. సుమారు 2,000 లీటర్ల నీటిని బయటకు తీసిన తర్వాత మొదటి చేప కనిపించింది. అయితే అది గాయపడి వెంటనే చనిపోయింది. మరో 500 లీటర్ల నీటిని తోడిన తర్వాత రెండో చేప లభించింది. అదే పూర్తి స్థితిలో లభించిన నమూనా కావడంతో దానిని ఈ కొత్త జాతికి 'హోలోటైప్'గా శాస్త్రవేత్తలు గుర్తించారు. ముంబైకి చెందిన ఠాక్రే వైల్డ్‌లైఫ్ ఫౌండేషన్, కొల్హాపూర్‌లోని శివాజీ యూనివర్సిటీ, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన షాంఘై సింక్రోట్రాన్ రేడియేషన్ ఫెసిలిటీ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన పరిశోధకులు కలిసి ఈ అధ్యయనం నిర్వహించారు. ఈ పరిశోధన వివరాలు 'జూకీస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇండో-గంగా మైదానాల్లో, గంగానది పరివాహక ప్రాంతంలో గుర్తించిన తొలి భూగర్భ జల చేపగా దీన్ని పరిశోధకులు పేర్కొన్నారు.

## అమెరికా కలలకు గండి.. భారీగా పడిపోయిన

# భారతీయుల గ్రీన్ కార్డ్ ఆమోదాలు

### భారతీయుల కోసం ఉద్దేశించిన ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ ఆమోదం రేటు భారీగా పతనం

### 2025లో 49.1శాతంగా ఉన్న రేటు 2026 ప్రథమార్ధంలో 35 శాతానికి క్షీణత

### అధికారుల కఠిన వైఖరి వల్లే తిరస్కరణలు పెరిగాయంటున్న ఇమ్మిగ్రేషన్ నిపుణులు

### భారత టెక్ ప్రొఫెషనల్స్‌పై ఈ ప్రభావం అత్యధికంగా ఉన్నట్టు వెల్లడి

### ప్రత్యామ్నాయంగా కెనడా, యూకే వైపు చూస్తున్న వృత్తి నిపుణులు




అసాధారణ ప్రతిభ కలిగిన వృత్తి నిపుణులకు అమెరికాలో శాశ్వత నివాసం కల్పించే ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ ఆమోదాల విషయంలో భారతీయులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2026 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో భారతీయుల ఆమోదం రేటు కేవలం 35 శాతానికి పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే ఇది చాలా తక్కువ కావడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా భారత టెక్నాలజీ నిపుణులపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.

గణాంకాలు ఏం చెబుతున్నాయి?

యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) డేటాను విశ్లేషించిన బౌండ్‌లెస్ ఇమ్మిగ్రేషన్ సంస్థ ఈ గణాంకాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరంలో ఈబీ-1ఏ కేటగిరీ కింద భారతీయులు 14,250 పిటిషన్లు దాఖలు చేయగా, వాటిలో 6,993 ఆమోదం పొందాయి. అప్పుడు ఆమోదం రేటు 49.1 శాతంగా ఉంది. కానీ, 2026 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో (రెండు త్రైమాసికాలు) దాఖలైన 7,316 పిటిషన్లలో కేవలం 2,571 మాత్రమే ఆమోదం పొందాయి. దీంతో ఆమోదం రేటు 35 శాతానికి పడిపోయింది. ఇదే సమయంలో తిరస్కరణల సంఖ్య కూడా పెరిగింది.

ఎందుకు ఈ పరిస్థితి?

అసాధారణ ప్రతిభ, నైపుణ్యాలు ఉన్న వ్యక్తులు ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దీనికోసం యూఎస్‌సీఐఎస్ నిర్దేశించిన పది ప్రమాణాలలో కనీసం మూడింటిని దరఖాస్తుదారులు తప్పనిసరిగా అందుకోవాలి. అయితే, గత కొంతకాలంగా అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణుల దరఖాస్తుల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు.

బౌండ్‌లెస్ ఇమ్మిగ్రేషన్ సహ వ్యవస్థాపకుడు జియావో వాంగ్ మాట్లాడుతూ.. "ఈబీ-1ఏ ఆమోదాల తగ్గుదల ప్రభావం భారత టెక్ నిపుణులపై ఎక్కువగా ఉంది. వారి తర్వాత చైనా దరఖాస్తుదారులపై కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది" అని తెలిపారు. ఇమ్మిగ్రేషన్ అటార్నీ జోయెల్ యానోవిచ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దరఖాస్తుదారుల నాణ్యత తగ్గలేదని, చట్టంలో మార్పులు రాలేదని, కానీ దరఖాస్తులను పరిశీలించే అధికారులు కఠినమైన ప్రమాణాలను వర్తింపజేస్తున్నారని ఆయన వివరించారు.

### ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ

ఈబీ-1ఏ విభాగంలో తిరస్కరణలు పెరగడం, ఇతర ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డ్ విభాగాలలో సుదీర్ఘ నిరీక్షణ ఉండటంతో చాలా మంది భారతీయులు ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నారు. కొందరు ఈబీ-1సీ (మల్టీనేషనల్ మేనేజర్), ఈబీ-5 (పెట్టుబడిదారుల కార్యక్రమం) వంటి ఇతర మార్గాలను పరిశీలిస్తున్నారు. మరికొందరు అమెరికాను వీడి కెనడా, యూకే వంటి దేశాలకు వలస వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. మొత్తం మీద అమెరికాలో నైపుణ్యం కలిగిన వలసదారుల పట్ల పెరుగుతున్న కఠిన వైఖరి, ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతుల వలస సరళిని మార్చేలా కనిపిస్తోంది.

# భారత్‌లో పిల్లల అశ్లీల కంటెంట్‌పై మెటా ఉక్కుపాదం..

### ప్రభుత్వంతో చర్చల వేళ కీలక నిర్ణయం

### పిల్లల అశ్లీల కంటెంట్‌పై చర్యలను ముమ్మరం చేసిన టెక్ దిగ్గజం మెటా

### కేంద్ర ఐటీ శాఖతో చర్చల నేపథ్యంలో ఈ కీలక పరిణామం

### నిబంధనలు పాటించకపోతే 'సేఫ్ హార్బర్' రక్షణ ఉండదని ప్రభుత్వం స్పష్టీకరణ

### ఒకసారి తీసేసిన కంటెంట్ మళ్లీ రాకుండా నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు

### కంటెంట్ విధానాల్లో భారతీయ సంస్కృతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన




భారత్‌లోని తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ (సీఎస్ఏఎం) వ్యాప్తిని అడ్డుకోవడంతో పాటు, అది మళ్లీ ప్రత్యక్షం కాకుండా అరికట్టేందుకు అమెరికా టెక్ దిగ్గజం మెటా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో జరుపుతున్న చర్చల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

'ఎన్డీటీవీ' ప్రాఫిట్ కథనం ప్రకారం.. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ, మెటా మధ్య ఈ విషయంపై కీలక చర్చలు జరిగాయి. చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను మెటా ఎలా నిర్వహిస్తోంది, ఒకసారి గుర్తించి తొలగించిన హానికరమైన కంటెంట్ మళ్లీ ప్రత్యక్షం కాకుండా నిరోధించడంలో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల బాధ్యతపై ఈ చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి. పిల్లలపై లైంగిక వేధింపుల కంటెంట్ భారతీయ చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించడమే కాబట్టి, ఈ విషయంలో మెటా చాలా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకసారి ఫ్లాగ్ చేసి తొలగించిన కంటెంట్ మళ్లీ సర్క్యులేట్ కాకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది.

'సేఫ్ హార్బర్' రక్షణపై ప్రభుత్వం స్పష్టత

ఈ నివేదికలోని వర్గాల సమాచారం ప్రకారం.. చట్టపరమైన నిబంధనలను పాటించడంలో విఫలమైతే, ప్లాట్‌ఫామ్‌లకు 'సేఫ్ హార్బర్' (చట్టపరమైన రక్షణ) లభించదని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అయితే, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై సెన్సార్‌షిప్ విధించడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, భారతీయ చట్టాలకు కట్టుబడి ఉండేలా చూడటమే తమ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. సామాజిక ప్రయోజనాలకు, హానికరమైన అంశాలకు మధ్య ప్లాట్‌ఫామ్‌లు సరైన సమతుల్యతను పాటించాల్సిన అవసరం ఉందని కూడా నివేదిక పేర్కొంది.

సోషల్ మీడియా వ్యసనం, దోపిడీకి సంబంధించిన కంటెంట్ వ్యాప్తి వంటివి కూడా ఆందోళన కలిగించే అంశాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో కంటెంట్ మోడరేషన్ విధానాల రూపకల్పన, అమలులో స్థానిక సాంస్కృతిక సందర్భాన్ని పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యమని ప్రభుత్వం నొక్కి చెప్పినట్లు సమాచారం. నిబంధనలు ఉల్లంఘిస్తే ఇంటర్మీడియరీలు సేఫ్ హార్బర్ రక్షణను కోల్పోయే అవకాశం ఉన్నప్పటికీ, ఏదైనా నిర్దిష్ట సందర్భంలో ఆ రక్షణ వర్తిస్తుందా లేదా అనేది చట్టపరమైన నిబంధనల పాటింపు ఆధారంగా కోర్టులు నిర్ణయిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల కంటెంట్ విధానాలు, వినియోగదారుల భద్రతపై నియంత్రణ సంస్థల నిఘా పెరుగుతున్న తరుణంలో ఈ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## 5జీతో వేగం.. 6జీ పైనా భారత్ దృష్టి..

# నివేదికలో ఆసక్తికర విషయాలు!

### 2030 నాటికి భారత్‌లో 62 శాతానికి చేరనున్న 5జీ వినియోగం

### ఆసియా పసిఫిక్ సగటును అధిగమించనున్న ఇండియా

### కవరేజీ కంటే వినియోగం పెంచడమే అసలు సవాల్ అని వెల్లడి

### భారత్ డిజిటల్ ప్రగతిపై జీఎస్ఎంఏ నివేదికలో ప్రశంసలు




5జీ టెక్నాలజీ వినియోగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవనుందని, 2030 నాటికి దేశంలో 5జీ స్వీకరణ 62 శాతానికి చేరుకుంటుందని 'గ్లోబల్ మొబైల్ కమ్యూనికేషన్స్ సిస్టమ్'(జీఎస్ఎంఏ) తన తాజా నివేదికలో వెల్లడించింది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంత సగటు 50 శాతం కంటే గణనీయంగా ఎక్కువ కావడం విశేషం. ఈ ప్రాంతంలో బంగ్లాదేశ్, ఇండోనేషియా, పాకిస్థాన్‌లతో పాటు భారత్‌ను కూడా 'ప్రముఖ దేశం'గా జీఎస్ఎంఏ గుర్తించింది.

ఒకప్పుడు నెట్‌వర్క్ కవరేజీ పెద్ద సవాల్‌గా ఉండగా, ఇప్పుడు దేశంలో ఆ సమస్య దాదాపు పరిష్కారమైందని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం కవరేజీ గ్యాప్ 5 శాతానికి పడిపోవడంతో అసలు సవాల్ కవరేజీ నుంచి వినియోగం, స్వీకరణ వైపు మారిందని తెలిపింది. స్మార్ట్‌ఫోన్ల ధరలు, డిజిటల్ నైపుణ్యాల కొరత, ఆన్‌లైన్ భద్రతపై నమ్మకం వంటివి మొబైల్ ఇంటర్నెట్ వాడకానికి ప్రధాన అవరోధాలుగా ఉన్నాయని వివరించింది.

ఈ సవాళ్లను అధిగమించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను నివేదిక ప్రశంసించింది. 'భారత్‌నెట్', 'ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ (పీఎంజీదిశ)' వంటి పథకాలను ఉదాహరణగా పేర్కొంది. పీఎంజీదిశ ద్వారా ఇప్పటికే 6.4 కోట్ల మంది గ్రామీణ పౌరులకు డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చినట్లు గుర్తు చేసింది. అదే సమయంలో డిజిటల్ నమ్మకాన్ని పెంపొందించడం కూడా భారత్‌కు ఆర్థిక ప్రాధాన్యతగా మారుతోందని, 2026 నాటికి ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీపై చేసే ఖర్చు 11.7 శాతం పెరుగుతుందని అంచనా వేసింది. ఇందుకు దేశంలో అమలవుతున్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం దోహదపడుతోందని తెలిపింది.

టెక్నాలజీలో స్వావలంబనపై భారత్ దృష్టి సారించిందని, 'ఆత్మనిర్భర్ భారత్' విధానం ఇందుకు నిదర్శనమని నివేదిక పేర్కొంది. బీఎస్ఎన్ఎల్ దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ టెక్నాలజీని వాడటం, దానిని 5జీకి అప్‌గ్రేడ్ చేసుకునే వీలుండటం గొప్ప విషయమని తెలిపింది. అంతేకాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని భారత్ ఇప్పటికే 6జీ స్పెక్ట్రమ్ రోడ్‌మ్యాప్‌ను కూడా ప్రకటించడం దాని దీర్ఘకాలిక ప్రణాళికకు అద్దం పడుతోందని వివరించింది. 5జీ, కృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) వంటివి తయారీ, సేవల రంగాల్లో ఉత్పాదకతను గణనీయంగా పెంచుతాయని నివేదిక అంచనా వేసింది.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త



## కొడాలి సెంటర్లలో వైఎస్సార్ 17 వ వర్ధంతి -సంక్షేమ సారథికి ఘన నివాళులు



ఘంటసాల శ్రీవార్త న్యూస్ : మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం ఘంటసాల మండలం కొడాలి సెంటర్లో బుధవారం నిర్వహించారు. కొడాలి సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, మండల ప్రచార విభాగం అధ్యక్షులు దిరిశం పిచ్చేశ్వరరావు, తెలుగురావుపాలెం మాజీ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు కుంపటి శరత్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, కొడాలి యేసుపాదం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతలు మాట్లాడుతూ కులమత పార్టీలకతీతంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రియంబర్స్మెంట్, రైతు రుణమాఫీ, తదితర పథకాలు అందించి ప్రజల గుండెల్లో నిలిచారని తెలిపారు.



పిఏసిఎస్ మాజీ చైర్మన్లు పరుచూరి రామకృష్ణ, తాతినేని వెంకట కృష్ణారావు, వేమూరి రత్నశేఖర్, శ్రీకాకుళం గ్రామపార్టీ అధ్యక్షులు మాదాసు సీతారాంబాబు, వైసీపీ నేతలు చిట్టూరి రమేష్, కొడాలి యేసుపాదం, పెదముత్తేవి వెంకటేశ్వరరావు, మట్టా నాగేశ్వరరావు, గుమ్మడి శ్రీనివాసరావు, కొండేటి సురేష్, సబ్బినేని శ్రీనివాసరావు, గణపనేని వెంకటేశ్వరరావు, చిట్టూరు వెంకటేశ్వరరావు, పెనుమత్స శేఖర్, కుంపటి రాము, కుంపటి సందీప్, కుంపటి లక్ష్మణ్, చికినం బాలాజీ, బూసి సుబ్రహ్మణ్యం, కొణతం శ్రీనివాసరావు, మట్టా నాగార్జున, గూడపాటి ఏడుకొండలు, డొక్కు మురళీ, అబ్బూరి నాగార్జున, కుంపటి హర్ష, పులగం రాజేంద్ర, తిరుమలశెట్టి సీతారాంబాబు, యార్లగడ్డ బుచ్చేశ్వరరావు, ముక్కు సురేష్ బాబు, బత్తుల అశోక్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేస్తున్న వికృతి

## ప్రజా నాయకుడిగా పవన్ కళ్యాణ్ ప్రస్థానం స్ఫూర్తిదాయకం విక్కుర్తి




అవనిగడ్డ సెప్టెంబర్ 2 శ్రీ వార్త : జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సినీ నటుడిగా విశేష ప్రజాదరణ పొందిన పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై స్పందిస్తూ రాజకీయాల్లోకి ప్రవేశించి, ప్రజా నాయకుడిగా ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. 2008లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, 2014లో జనసేన పార్టీని స్థాపించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని తెలిపారు.2019 ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు ఎదురైనా ప్రజలకు దూరం కాకుండా వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడారని విక్కుర్తి పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటులో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని, జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ విజయం సాధించడం ఆయన నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని విక్కుర్తి తెలిపారు. ఆయన నాయకత్వంలో 2024 ఆగస్టులో రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రపంచ రికార్డుగా గుర్తించి, పవన్ కళ్యాణ్‌కు సర్టిఫికెట్, పతకాన్ని అందజేసిందని తెలిపారు.గ్రామసభల్లో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలనే లక్ష్యంతో 2024 అక్టోబర్‌లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని చేపట్టారని విక్కుర్తి వివరించారు. 13,326 గ్రామ పంచాయతీల్లో సుమారు 30 వేల అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.4,500 కోట్ల మేర నిధులు కేటాయించడం గ్రామీణాభివృద్ధిపై పవన్ కళ్యాణ్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.ప్రజా సేవ, గ్రామీణాభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగుతున్నారని పేర్కొన్న విక్కుర్తి శ్రీనివాసరావు.. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాట్లాడుతున్న పాస్టర్ నీల రాజ మనోహర్

## దళిత క్రైస్తవులకు సమాన హక్కుల కోసం పోరాడదాం

**దళిత క్రైస్తవ పోరాట సమితి కన్వీనర్ పాస్టర్ నీలా రాజ్ మనోహర్**



అవనిగడ్డ సెప్టెంబర్ 2 శ్రీ వార్త : దళిత క్రైస్తవులకు సమాన హక్కుల కోసం పాస్టర్లందరూ ఐక్యమై పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందని దళిత క్రైస్తవ పోరాట సమితి కన్వీనర్ పాస్టర్ నీలా రాజ్ మనోహర్ పేర్కొన్నారు. స్థానిక ఈస్టోస్ట్ సమీపంలోని ఎస్సీ కాలనీ లెటర్ అఫ్ గాస్పెల్ మినిస్ట్రీస్ నందు బుధవారం దళిత క్రైస్తవ పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత దైవజనుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ మనోహర్ మాట్లాడుతూ 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లోని మత ఆధారిత పరిమితిని తొలగించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రార్థనా మందిరాలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ప్రతి ఒక్కరికీ మత స్వేచ్ఛ ఉండేలా ప్రతి మతానికి సమాన గౌరవం ఇచ్చేలా చూడాలన్నారు. ప్రార్థనా మందిరాలపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ శాంతియుత ఐక్యత ఉండేలా పోరాడదామని చెప్పారు. చట్టసభలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ కమిటీలు, కార్పొరేషన్లు, బోర్డులలో క్రైస్తవ జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలన్నారు. మండల గ్రామ పంచాయితీ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసుకుని క్రైస్తవులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విలియం కేరీ, సతీష్, లింగం ప్రసాద్, గౌరుముచ్చు జయరావు, జోసెఫ్పాల్, ఎల్ తిమోతి, ఏసుబాబు, పి డేవిడ్ రాజు, ఆశీర్వాదం, తిమోతితో పాటు మచిలీపట్నం పార్లమెంటరీ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి పాస్టర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహానికి

## పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ సెప్టెంబర్ 2 శ్రీ వార్త : సాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్ మెంట్, 108 వాహనాలు వంటి కార్యక్రమాలు ద్వారా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలు లిఖించారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద, వంతెన సెంటర్లో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహాలకు సింహాద్రి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన పలు పథకాలు పలు రాష్ట్రాలకు, దేశాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. యువనాయకుడు సింహాద్రి వికాస్ మాట్లాడుతూ పార్టీల అతీతంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించిన ఘనత వైఎస్సార్‌దే అన్నారు. అనంతరం ఆయన స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతీదేవి, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, మాజీ సర్పంచ్‌లు నలుకుర్తి పద్విరాజ్, గౌరుముచ్చు ఉమా, సైకం బాబూరావు, మండలం కోఆప్షన్ సభ్యుడు షేక్ నజీర్ బాషా, పార్టీ నాయకులు గార్లపాటి గోపీ, ఎంపీటీసీ తోట గణేష్, సామర్ల రామచంద్రరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ

శ్రీ వార్త న్యూస్ : కోడూరు: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత





పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్‌ను బహూకరించారు. సిద్దినేని గోపి అందించిన కంప్యూటర్, ప్రింటర్‌ను అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులకు అందజేశారు.అనంతరం కంప్యూటర్, ప్రింటర్‌ను అందించిన సిద్ధినేని గోపిని విక్కుర్తి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి అభినందించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని విద్యాభివృద్ధికి ఉపయోగపడే సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని గోపిని కోరారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని విక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, సాంకేతిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడా సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.పాఠశాలకు విచ్చేసిన విక్కుర్తి కి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికులతో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే మండలి

- కేక్ కట్ చేస్తున్న యువ నాయకుడు మండలి రాజా
- దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మండలి
- జనసేన పార్టీ శ్వాస వెన్నెముక యువత
- స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేనకు కేటాయించే ప్రతి సీటు గెలవాలి
- పవన్ కళ్యాణ్ చేసిన త్యాగాన్ని ఎవరూ విస్మరించకూడదు
- ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు
- అవనిగడ్డలో కదం తొక్కిన వేలాదిమంది జనసైనికులు, వీరమహిళలు



అవనిగడ్డ సెప్టెంబర్ 2 శ్రీ వార్త : జనసేన పార్టీ శ్వాస వెన్నెముక యువత అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, వెంకట్రామ్, పార్టీ నాయకులు పూజలు చేశారు. ఆలయం వద్ద నుంచి అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల నుంచి తరలివచ్చిన వందలాది మంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు యువనేత మండలి వెంకట్రామ్ నాయకత్వంలో పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ యువత వెంట నడిచి వారిలో ఉత్సాహం నింపారు. వంతెన సెంటరులో సింహాద్రి పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పంచిపెట్టారు. గాంధీ క్షేత్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వేడుకల్లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల కేకును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, వెంకట్రామ్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆవిర్భావ సభ లైవ్ తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆలోచనలు యువతపైనే ఉన్నాయన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని యువశక్తి జనసేన పార్టీకి ఉందన్నారు. యువతను ముందుకు నడిపే దృక్పథంతో పవన్ కళ్యాణ్ జనసేన యువజన విభాగం ప్రకటించారన్నారు. జనసేనాని ప్రకటించిన కార్యాచరణను భవిష్యత్తులో సంపూర్ణముగా నెరవేర్చేలా యువత శపథం తీసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్మోహనరెడ్డి దుర్మార్గ పరిపాలనను ఎదిరించిన మహా వీరుడు పవన్ కళ్యాణ్ నాటి వైసీపీ అభివృద్ధి నిరోధక పాలనను సాగనంపటానికి టీడీపీతో జతకట్టి బీజేపీని ఒప్పించి కూటమి ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, రాష్ట్రం ప్రగతి బాటలో పయనించేందుకు కూటమి ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ కృషి, సీట్ల సర్దుబాటులో జనసేన పార్టీ 21సీట్లకు తగ్గటంతోనే రాక్షస సంహారం జరిగి, కూటమి ప్రభుత్వ ఆవిర్భావంలో పవన్ కళ్యాణ్ చేసిన త్యాగాన్ని ఎవరూ విస్మరించకూడదని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేనకు కేటాయించి ప్రతి సీటు గెలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్న స్ఫూర్తితో ఇదే దీక్షతో ఇదే ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, యువనేత మండలి వెంకట్రామ్ కృషి ప్రశంసనీయం అన్నారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. యువత మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అత్యధిక ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. జనసేన పార్టీలో పనిచేస్తున్న యువత ప్రతి ఒక్కరు ఈ దిశగా ఆలోచించి స్థానిక సంస్థల్లో ఘన విజయాలే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఘంటసాల మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సుగ్గున పవన్ కుమార్ ఆధ్వర్యంలో 50మంది ఎస్టీలకు దుప్పట్లు పంచిపెట్టారు. కోడూరు మండల పార్టీ ఆధ్వర్యంలో వంద మంది నిరుపేద ఎస్టీలకు నూతన వస్త్రాలు దానం చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, వీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, అవనిగడ్డ, మోపిదేవి, కోడూరు, చల్లపల్లి, ఘంటసాల మండలాల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, చోడగం విమల్ కృష్ణ, కోన రాజశేఖర్, సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు కొండవీటి సునీత, గాజుల శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, లంకె భాస్కరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్లు బొందలపాటి వీరబాబు, కోట సుబ్బారావు, యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, అరజా రాధిక, పూతబోయిన కరుణ కుమార్, లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, దేవస్థానం డైరెక్టర్లు, జనసేన పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత లంకమ్మ మాన్యంలో జనసేన పార్టీ లంకమ్మ మాన్యం యువత ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్లో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మొక్కలు నాటారు. జనసేన పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు.



## రాష్ట్రాభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ కృషి అభినందనీయం:- తాడికొండ చిన్నా

-శ్రీకాకుళంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..




ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం టీడీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. తాడికొండ చిన్నా మాట్లాడుతూ ప్రజాసేవ పట్ల నిబద్ధతతో, రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంలో కీలకంగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సీతారామరాజు, జనసేన పార్టీ నాయకులు తాడికొండ సాయి తేజ, మాదాసు వినయ్, గాదె వెంకట దుర్గా ప్రసాద్, కటారి తాతయ్య, నీటి సంఘం అధ్యక్షులు బోయిన మణి, గోపు దుర్గా నాని, కొండవీటి కోటేశ్వరరావు, తాడికొండ వీరబాబు, సోమిశెట్టి గోపి, తిరుమలశెట్టి సూరిబాబు, గోపు సూరిబాబు, జీళ్ళ శ్రీనివాసరావు, మత్తి శ్రీనివాసరావు, పువ్వాడ రవి కిరణ్, అడపా విజయ్, తిరుమలశెట్టి శివాజీ, కొండవీటి రవి కుమార్, గుడ్లవలేటి నాగబాబు, కొండవీటి మల్లేశ్వరరావు, రాచూరి రాజేష్, కొక్కిలిగడ్డ చంటి, గోపు సుధీర్, ఆత్కూరి ఆంజనేయులు, కొల్లిపర చిన్ని, గాదె రమేష్, ఎర్రబాల స్వామి నాయుడు, నాగేశ్వరరావు తదితరులతో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తినింపే వాడే నిజమైనగురువు... డీఈఓ యు వీ సుబ్బారావు.

కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ : విద్యార్థులకు క్రమశిక్షణ,పట్టుదల,క్రీడాస్ఫూర్తి నింపే వాడేనిజమైన గురువుఅని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శనివారం కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం ద్వారా వారిని చదువులో, ఆటలలో ముందుంచడం జరుగుతుందన్నారు.2025,26 సంవత్సరాలఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు మారుమూల ప్రాంతమైన పమిడిముక్కల జడ్పీహెచ్ఎస్ కు రావడం గొప్ప విషయం అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుంటక మెర్సి,వ్యాయామఉపాధ్యాయుడుఇమ్మడివెంకటనారాయణలను సన్మానించారు. కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ప్రధానకార్యదర్శి అరుణ మాట్లాడుతూ పట్టుదలకు మారుపేరు నారాయణ అని జిల్లాలో ఎక్కడా లేనివిధంగా జాతీయ క్రీడైన హాకీకి ప్రాధాన్యం ఇచ్చి స్కూల్ గేమ్స్ లో జాతీయ క్రీడాకారులను తయారు చేయడం గొప్ప విషయం అన్నారు.ప్రధానోపాధ్యాయు రాలు మెర్సి మాట్లాడుతూ పిడి కృషి వల్ల తమ పాఠశాల 2024 వ సంవత్సరంలో ద్వితీయ స్థానంలో,2025, 2026 సంవత్సరాలలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందన్నారు,తమ పాఠశాల విద్యార్థులు విలువిద్యలో కూడా రాణిస్తున్నారని,గత సంవత్సరం క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని,దీనికి పిడి కృషి అనిర్వచనీయంఅనికొనియాడారు.ఈ కార్యక్రమంలో డివైఈవో శేఖర్ సింగ్,జిల్లాలోనివివిధ పాఠశాలలవ్యాయామఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామి ఆలయానికి డీడీఎన్ఎస్ పథకం వర్తింపు

## ధూప దీప నైవేద్య పథకం మంజూరుపై సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



హనుమాన్ జంక్షన్ శ్రీవార్త న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ధూప దీప నైవేద్య పథకం (డీడీఎన్ఎస్) కింద రూ.5 లక్షల లోపు ఆదాయం కలిగిన దేవాలయాలకు అందిస్తున్న ఆర్థిక సహాయంలో భాగంగా, బాపులపాడులోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానానికి నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయం మంజూరు చేయడంపై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ భక్త బృందం హర్షం వ్యక్తం చేశారు. ఆలయంలో నిత్యం ధూప, దీప, నైవేద్యాలతో పాటు పూజా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని వారు పేర్కొన్నారు. ఆదాయం తక్కువగా ఉన్న చిన్న దేవాలయాల నిర్వహణకు ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూత సనాతన ధర్మం, గ్రామీణ దేవాలయాల సంస్కృతి పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ధూప దీప నైవేద్య పథకం కింద శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానానికి ఆర్థిక సహాయం మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆలయ కమిటీ, గ్రామ భక్త బృందం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆలయానికి ఈ పథకం వర్తింపజేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో నిత్య ధూప, దీప, నైవేద్యాలతో పాటు పూజా కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేసిన విక్కుర్తి



కోడూరు శ్రీవార్త న్యూస్ : అవనిగడ్డ / కోడూరు : జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు పురస్కరిం చుకుని అవనిగడ్డ ప్రభుత్వ ఆ సుపత్రి,కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సిద్ధినేని గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు చేతుల మీదుగా రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001